


"శ్రీరాం...! ఏంటలా చూస్తున్నావ్ నన్ను... కొత్తగా?"

"ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్, ఏమిటా అనా?"

"అదే శ్రీరాం... మన ప్రదీప్ ర్యాంక్ తెచ్చుకుని, మొదటి పదిమందిలో వున్నాడని పేపర్లో చూసి ఎంత మురిసిపోయాం మనం? ఎమ్.పి.సి. గ్రూప్ తీసుకుంటానన్నాడు వాడు. నీ ఇష్టం... నువ్వు ఇంజనీరింగ్ చేసి, సర్ విశ్వేశ్వరయ్య అంతవాడివి కావాలి. నాలాగా గుమస్తాగిరీ వెలగబెట్టకూడదు" అన్నావు నువ్వు.

ఏ కాలేజీలో చేర్పించాలి వీణ్ణి? అని మనం ఎంత తర్జనభర్జన పడ్డామో జ్ఞాపకం వస్తోంది. అబ్బబ్బబ్బ... ఎంత వాదించుకున్నామో! 'ఆడపిల్లలూ, మగపిల్లలూ కలిసి చదివే కాలేజీ అయితే మగపిల్లలు ఆడపిల్లలతో మాట్లాడడానికి బెదిరిపోక, వంకర తీగెలాగా మెలికలు తిరిగిపోక, పిచ్చిపిచ్చి సిగ్గుతో ముంగిలా తయారవక, వ్యక్తిత్వవికాసంతో, ఆడామగా అనే తేడా లేకుండా ధైర్యస్తులుగా, మర్యాదస్తులుగా తయారవుతారన్నావు. అంతేకాదు. ఆడపిల్లలతో చదువులో పోటీపడి బాగా చదువుతారన్నావు".

"నేనన్నది కూడా గుర్తుండే ఉంటుంది నీకు. ఆడపిల్లలూ మగపిల్లలూ కలిసి చదివే కాలేజీల్లో చదువు మీదకన్నా స్నేహాలపట్ల, ఇతర ఆకర్షణల మీదా ధ్యాస ఎక్కువయి, చదువు దెబ్బతింటుందన్నాను. తెలిసీ తెలియని వయస్సులో ప్రేమా, ఐ లవ్ యూ అంటూ మొదలు పెడితే పిల్లలు పాడయిపోతారన్నాను. అంతేకాక... పేపర్లో పడ్డ ఒక కథ కూడా చెప్పాను".

"కథ కాదు శ్రీరాం! నిజంగా జరిగిన విషయమే చెప్పాను. ఎనిమిదో క్లాసు చదివే అమ్మాయి, పదోక్లాసు చదివే అబ్బాయీ ఒకే స్కూల్లో చదువుతూ ప్రేమించుకున్నార్ట. చెట్టాపట్టాలేసుకుని తిరిగారట. ఒకరోజున ఇందిరా పార్కులో సినిమాల్లోలాగా పాటలు పాడుకుంటూ, డాన్సులు చేసుకుంటూ పోలీసుల కళ్లలో పడ్డారుట. ఇద్దర్నీ పట్టుకెళ్లి జువినైల్ కోర్టులో వుంచారట. 'నన్నింటికి పోనియ్యండి... నాకు ప్రేమవొద్దు' అంటూ ఆ పిల్లాడు ఏడ్చాడట. ఆ పిల్ల మాత్రం అందర్నీ నిలదీసి అడిగిందట. 'మేమేం తప్పు చేసామని పట్టుకున్నారు? ప్రేమించుకోవడం తప్పా? మేము పెళ్లిచేసుకుంటాం. మా పెళ్లికి పెద్దలు ఒప్పుకోకపోతే నేను పాచిపనైనా చేసి, అతణ్ణి చూసుకుంటాను. అతణ్ణేమీ అనకండి. కావాలంటే నన్ననండి' అందిట! ఈ సంభాషణలు ఏ టి.వి. సీరియల్లోవో, ఏ కొత్త సినిమాలోవో అర్థంకాక అందరూ జుట్టుపీక్కున్నారట. నేనీ విషయం చెబుతూంటే నువ్వు నవ్వేవు. అలా నవ్వితే ఇదేదో సరదాగా నవ్వే విషయంలాగా భావిస్తున్నావని నాకు కోపం వచ్చింది. ఇలాంటి సంఘటనలు ఎంత ప్రమాదకరమైనవో, ఎటువంటి పరిణామాలకు దారితీస్తాయో ఊహించలేక నేను బాధపడుతూంటే నీ నవ్వు నాకు చాలా కోపం తెప్పించింది. ఇదిగో ఈ పేపరు చదువు. నేనేదో ఊహించో, కల్పించో చెప్పడం లేదు. పేపరు నీమీదికి విసిరేసాను. నాకు బాగా కోపం వచ్చిందని గ్రహించావు".

'ఇదంతా ఎందుకు? నీ ఇష్టం వచ్చిన కాలేజీలోనే చేర్పిద్దాం ప్రదీప్‌ని' అన్నావు.

నాకు కోపం ఇంకా ఎక్కువయిపోయింది. "అంతా నాఇష్టమేనా? నీకంటూ ఏ అభిప్రా

శారదా అశోకవర్ధన్

యమూ ఉండదా? నీ వుద్దేశ్యమేమిటో చెప్ప వా?" అన్నాను.

"శాంతీ! ఈ ప్రపంచంలో రోజుకి లక్ష సంఘటనలు జరుగుతూ వుంటాయి. అలా ప్రతీ సమస్యనీ చూసి భయపడిపోతే జీవించ దం సాధ్యమా? రోడ్డుమీద రాళ్లూ రప్పలూ ముళ్లూ వుంటాయనినడక మానేస్తామా? నువ్వు ప్రదీప్‌తో మాట్లాడు. మీ ఇద్దరూ ఏ కాలేజీ అంటే ఆ కాలేజీకి పంపడానికి నేను రెడీ! సరేనా?" అన్నావు.

"నేనెప్పుడో మాట్లాడేసాను వాడితో. వాడూ ముందు నీలాగే 'మీఇష్టం... నాన్నగారూ, నువ్వూ ఏ కాలేజీ అంటే అదే' అన్నాడు. 'టెండర్ ప్లాంట్స్ కాలేజీ బాగుంటుందని విన్నాను' అన్నాను. 'అది బెస్ట్ కాలేజి' అన్నాడు. 'వాళ్ల రూల్స్ బాగున్నాయి. పదోతరగతి వరకూ స్కూల్లో క్రమశిక్షణతో, ఒకరకమైన భయభక్తు లతో పెరిగిన పిల్లలు ఒక్కసారిగా కాలేజీలోకెళ్లి, బావిలోంచి సముద్రంలో పడ్డట్టు కలవర పడతారు. ఆ స్వేచ్ఛ ఒక్కొక్కసారి విచ్చలవిడి తనానికి దారితీస్తుంది. తెలిసీ తెలీని ప్రమాద కరమైన వయస్సది' అన్నాను. నువ్వు వెంటనే సరేనన్నావు. మర్నాడే వెళ్లి ఫీజుకట్టేసావు. ప్రదీప్ 'టెండర్‌ప్లాంట్స్' కాలేజీలో చేరిపో యాడు. బాగా చదువుతాడనే పేరు కూడా తెచ్చుకున్నాడు. మనం ఎంత సంబరపడి పోయాం శ్రీరాం?

ఏమిటో... పాత జ్ఞాపకాలన్నీ ముసురు కుంటున్నై ఇవ్వాళ. అసలు ఈ జ్ఞాపకాలన్నీ భద్రంగా మెదడులో ఏదో ఒక అరలో వుంటా యేమో! సమయం దొరికినప్పుడల్లా నీటి కెర టాల్లా దొర్లుకొస్తాయ్. చేదు జ్ఞాపకాలని మరిచి పోయి, తీపి జ్ఞాపకాలను మాత్రమే గుర్తుంచు కోండి అని చెబుతూ ఉంటారు. అదెలా సాధ్యం? అలా చేసే శక్తి మనిషికుందా? మనసుని జయించే శక్తి మనిషికుంటే, మనిషి దేవుడే అవుతాడని నా ఉద్దేశ్యం!

ఆ రోజు నువ్వు ఎన్నడూ లేనిది ఆఫీసుకి సెలవుపెట్టి ఇంట్లో ఉన్నావు. ఆశ్చర్యం, ఆనందం నన్ను ఉక్కిరిబిక్కిరి చేసాయి. నీకిష్ట మైన వంటలన్నీ చేసాను. సాయంత్రం సినిమా కెళదామన్నావు. రాజారావుని కలిసొస్తానని, వచ్చేసరికి రెడీగా వుండమనీ చెప్పి వెళ్లావు. 'ఏ సినిమాకి వెళదాం?' అడిగాను.

'నీ ఇష్టం'... మళ్లీ అదేపాట.

అదే వొద్దన్నాను. అన్నీ "నీ ఇష్టం... నీ ఇష్టం... అనే బదులు... ఒక్కసారైనా ఇది నా ఇష్టం" అని చెప్పకూడదూ?


'శాంతీ! నువ్వే నాఇష్టమైనపుడు నా ఇష్టాలన్నీ నీ ఇష్టాలే కదా" అన్నావు.

'ఏ పాత సినిమాలో డైలాగిది? ఏదో సిని మాలో అక్కినేని నాగేశ్వరరావు డైలాగులా ఉంది" అన్నాను.

నువ్వు యధాప్రకారం దిక్కులు పిక్కటిల్లేలా పెద్దగా నవ్వేసావు.

నువ్వు నీ ఫ్రెండ్ రాజారావుని కలవడాని కెళ్లావు. నువ్వొచ్చేసరికి నేను రెడీగా వాకిలి దగ్గరే కనిపించాలని స్నానంచేసి, నీకిష్టమైన ఎర్రటిఅంచున్న తెల్లచీర కట్టుకున్నాను. దొడ్లోని జాజిపూలుకోసి, దండగుచ్చి సగం వెంకటేశ్వర స్వామి ఫొటోకి వేసి, సగం నేను తల్లో పెట్టుకు న్నాను. ఇంకా నువ్వు రాలేదేమిటా అని వాకిలి తలుపు తీసుంచి, సోఫాలో కూర్చున్నాను.

అడుగుల చప్పుడు విని తొంగిచూసాను. నోట మాట రాలేదు. ఏమీ అర్థంకాలేదు. రాజారావూ, మరో నలుగురూ కలిసి నిన్ను మోసుకొచ్చారు. స్థాణువులా నుంచుండి పో




యాను. రాజారావు లోపలికెళ్లి చాప తీసుకొచ్చి పరిచాడు. నిన్ను చాపమీద పడుకోబెట్టారు. 'గుండెపోటు తీవ్రంగా వచ్చింది. ఇంటి పక్కనే ఉన్న డాక్టర్ని పిలిచేలోగానే ప్రాణంపోయింది' చెప్పాడు రాజారావు. అందరూ కలిసి ఎవరెవ రికో ఫోన్లు చేసారు. టేబుల్‌మీదున్న డయరీ తీసి, బంధువులకీ, స్నేహితులకీ వాళ్లే చెప్పారు. క్షణాల్లో ఇల్లు ఏడుపులతో నిండిపోయింది. నేను స్పృహతప్పి పడిపోయాను. మర్నాటిదాకా స్పృహరాకుండా డాక్టరు మందులేవో ఇచ్చి పడుకోబెట్టారు. ప్రదీప్‌ని ఎవరెవరో ఊరుకో బెడుతున్నారు! నా ఆశలన్నీ పేకమేడల్లా కూలి పోయాయి. నిర్జీవంగా మిగిలాను నేను. పన్నెం డు రోజులూ జనంతో కిటకిటలాడి పోయిన ఇల్లు ఒక్కసారిగా దహనసంస్కారాలాగిపో యిన స్మశానవాటికలా వెలవెలబోయింది. మా అన్నయ్య రఘు నన్నూ, ప్రదీప్‌నీ వాళ్లింట్లో వుండమన్నాడు, ఈ ఇల్లు అద్దెకిచ్చేసి. అలాగే, మీ తమ్ముడు లక్ష్మణరావ్ కూడా వాళ్లవూరు విజయవాడ వచ్చేయమన్నాడు. కానీ, నిస్స హాయస్థితిలో ఏ బంధువుల ఇళ్లకీ వెళ్లకూడదని నా ఉద్దేశ్యం. ఇక్కడే ఉండి, మనం కోరుకున్న విధంగా ప్రదీప్‌ని పెంచాలని అనుకున్నాను. అందుకే నువ్వు కొన్న కూకట్‌పల్లి ఇంట్లోనే ఉండిపోయాను.

'అరె! శ్రీరాం! ఎక్కడికి పోయావ్? బోరుగా ఉందా? నన్ను చెప్పనీ శ్రీరాం...

ప్రదీప్, బదరీ బాగా స్నేహితులయ్యారు కాలేజీలో. ఇద్దరూ బాగా చదువుతున్నారు. అందుకే బదరీ కూడా నాకు ప్రదీప్‌లాగే అనిపించేవాడు.. ఇద్దరికీ ఎంసెట్‌లో మంచి ర్యాంకే వచ్చింది. ఇద్దరూ కృషీ ఇంజనీరింగ్ కాలేజీలో చేరారు. మియాపూర్‌కి వాళ్ల కాలేజీ బస్సులే ఉన్నాయి. అందుకే కాలేజీకి వెళ్లి రావడం ప్రదీప్‌కి కష్టం అనిపించలేదు. మంచి కాలేజీలో సీటు దొరికినందుకు ఎంతో సంతో షించాను. శ్రీరాం! నీ తరువాత వాడే నా శ్వాసగా, నా ధ్యాసగా బతికేను. ప్రదీప్ ప్రగతిని

గురించి మాట్లాడే వాళ్లెవరూ ఇప్పుడు లేరు. మనిద్దరం కన్న కలల గురించి చర్చలు లేవు. నాలో నేనే... అన్నీ స్వగతాలే!

'అరె! శ్రీరాం... ఉన్నట్టుండి ఇంత చీకట యిందేమిటి? అంటే రాత్రైపోయిందా? ఏమో? ఏమీ తెలీడంలేదు. కళ్లు మూసుకుపోతు న్నాయి. ఏమిటీ జ్ఞాపకాలు? మెదడుని తినేస్తు న్నాయి.

శ్రీరాం! నీ పెన్షన్ డబ్బులతోనే ఇల్లు గడు పుతూ, నీకొచ్చిన గ్రాట్యుటీని బ్యాంకులో వెయ్య డంవల్ల ఎవరినీ దేహీ అని అడగకుండా, అప్పుసప్పూ చేయకుండా ప్రదీప్‌కి ఇంజనీ రింగ్ కాలేజీలో ఫీజు కట్టేసాను.

కానీ... కానీ... ఎందుకిలా జరిగింది?

ఏ నోటి శాపమో, ఏ శాపఫలమో నన్ను చీల్చేస్తోంది.

నువ్వు పోయినప్పుడు కూడా బద్దలవ్వని నా గుండె ఇప్పుడు ముక్కలుముక్కలవుతోంది శ్రీరాం...! ఈ ప్రపంచం అంతా అగ్నిగుం డంలా మలమల మాడిపోతూన్నట్టుంది.

శ్రీరాం! ఓంకారనాదాలు పలికే పవిత్ర భూమి మనది. పురాణపురుషులు, ఎందరో పుణ్యవతులూ పుట్టిన మహాక్షేత్రం మనదేశం. మరి ఇలా మారిపోతోందేమిటి? ఎటు పోతున్నాం మనం? ముక్కుపచ్చలారని పసి కూనలమీద అఘాయిత్యాలా? అత్యాచారాలా? పళ్లూడి, కళ్లుకనబడని మూడుకాళ్ల ముదుసలికీ పడుచుపిల్లతో కామకలాపాలు కావాలి. ఇక




గుంటూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి శతాధిక కవిసమ్మేళనంలో "జీవన్" రచించిన "గ్లోబలి" పుస్తకావిష్కరణ చేస్తున్న శ్రీ అద్దేపల్లి రామమోహనరావు. చిత్రంలో అధ్యక్షులు శ్రీ సోమేపల్లి వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కోసూరి రవికుమార్, కెంపుగుండె షంషేర్ అహ్మద్, శ్రీ ముత్యాల ప్రసాద్, శ్రీ జి.వి. పూర్ణచంద్, శ్రీ పెనుగొండ లక్ష్మీనారాయణ, శ్రీ బి. హనుమారెడ్డి ఉన్నారు.

యువత వేసే వెర్రితలలవైనం ఏమని చెప్పాలి? ఎదిగీ ఎదగని మొగ్గల్లాంటి పసివాళ్లు. పైపెచ్చు సెక్స్‌ఎడ్యుకేషన్ అంటూ విజ్ఞులు సైతం ప్రచారాలు చేస్తున్నారు. పిల్లలకి నేర్పించవలసిన విషయమా ఇది? అని అడిగే నాథుడు లేడు. పాతకాలంలో ఏవో కొన్ని బూతుపత్రికలు మాత్రమే బూతులు రాసేవి. ఇప్పుడు ప్రతీ దిన, వార, మాస పత్రికా ఒక బూతు కథనో, శీర్షికనో తప్పనిసరిగా నడిపిస్తున్నాయి. దీనివల్ల కాస్తో కూస్తో తెలిసినవాళ్లే ఉద్రేకానికి గురౌతున్నారు. మరి పసిజీవితాలు నాశనమైపోవూ?

"ఏమిటీ? కళ్లు గిరగిరా తిరిగిపోతున్నాయి. నేను పడిపోతున్నానేంటి?

అయ్యో! ఎలా? ఎవరైనా పట్టుకుంటే బావుణ్ణు!

మళ్లీ ఆలోచనలే! తెగవేమిటి?

శ్రీరాం! పిల్లలెవరూ ఈ రోజుల్లో మన చరిత్ర గురించీ, మన సంస్కృతి గురించీ చదవడంలేదు. గతంతో వాళ్లకి పనిలేదు. పాఠశాలల్లోనూ మన జాతి చరిత్ర కానీ, మనదేశ నాయకుల గురించి కానీ, నీతి వాచకాలుగానీ చెప్పడంలేదు. అవి పాఠ్యాంశాలే కావు. ఇంట్లో అమ్మమ్మలూ, నాయనమ్మలూ ఉండడంలేదు కథలు చెప్పడానికి. అమ్మా నాన్నలకి హైటెక్ ఉద్యోగాలు. ఓపికా, తీరికా ఉండదు. పిల్లలకి అడిగినంత డబ్బిచ్చి, పోటీలుపడి ఒకరికంటే మరొకరు ఇంకా ఎక్కువగా పిల్లలకి సౌకర్యాలు కల్పిస్తున్నామని అనుకుంటున్నారేతప్ప, వాళ్లు టీవీలలో ఎంత దరిద్రపు సీరియళ్లు చూస్తున్నారో, ఎటువంటి చెత్త సినిమాలు చూస్తున్నారో, వెబ్‌సైట్‌లలో ఏమేమి దృశ్యాలు చూస్తున్నారో, సెల్‌ఫోన్లలో ఎటువంటి సంభాషణలు చేస్తున్నారో తెలుసుకోలేకపోతున్నారు. పొరబాటున ఏదైనా పత్రిక తిరగేస్తే సెక్స్‌స్పెషలిస్టల చేత ప్రశ్నలూ, సమాధానాలూ, వ్యాసాలూ... సెక్స్‌లో ఎలా ఆనందంగా వుండాలీఅనో, ఎందరితో తిరిగినా రోగాలు రాకుండా ఎలా జాగ్రత్తపడాలీ అనో, సెక్స్‌కథల పోటీలో బూతు బొమ్మలతో సహా ప్రచురించిన కథలూ, వ్యాసాలూ చదువుతున్నారేతప్ప, పిల్లలు మరో విషయాలూ తెలుసుకోవడంలేదు.

చిడుము అబ్బినట్టు సిరి అబ్బుతుందా? ఇవి ఆకర్షించినట్టు వేరే విషయాలు చిట్టి మనసులను తట్టలేవుకదా!

పెద్దపెద్ద రోగాలు రాకుండా, వొస్తే ఏం చెయ్యాలో, కేన్సర్, చికెన్‌గున్యాలాంటి వాటికైనా లేని ప్రకటనలు... గర్భంరాకుండా ఏంచెయ్యాలి? సెక్స్‌వ్యాధులు రాకుండా, జీవితం హాయిగా ఎలా గడపాలో దానికి కావలసిన పరికరాల గురించీ వివరంగా, ప్రతీ ప్రకటనా చెబుతోంది. ఫలితం... ఆ పరికరాలు బడికి వెళ్లే పిల్లల పుస్తకాల బ్యాగుల్లోనూ, ప్యాంటు జేబుల్లోనూ వుంటున్నాయి. దీన్ని ఆపడం ఎలా? అందరూ బాధపడిపోతున్నారు పిల్లలు చెడిపోతున్నారు, పాడైపోతున్నారని. కానీ దీన్ని ఎలా అరికట్టాలో చెప్పడంలేదు. ఈ పని ఎవరు చెయ్యాలి? ప్రభుత్వాలా? వాళ్లకి తీరికలేదు. ప్రజలా? ప్రజాఉద్యమాలు మనదేశంలో రావు.

ఆలోచనలు మెదడు నరాలని తెంపేస్తున్నాయి. గట్టిగా అరవాలని నోరు తెరిచాను. శబ్దం రావడంలేదు. నాలిక పిడచకట్టుకుపోతోంది.

శ్రీరాం... శ్రీరాం... నా పిలుపు నీకు వినబడడంలేదా?

"అయ్యో! మన ప్రదీప్... వింటున్నావా శ్రీరాం! దౌర్భాగ్యుడు... ఎంత పనిచేసాడో

తెలుసా? మన కడుపున చెడబుట్టాడు!

శ్రీరామచంద్రుడిలాంటి నీకు, కలలోనైనా నిన్ను తప్ప మరొకరి గురించి ఆలోచించని నాకు... వీడెలా పుట్టాడో అర్థంకావడంలేదు. బాగా చదువుకుంటున్నాడనీ, ర్యాంకులు తెచ్చుకుంటున్నాడనీ గర్వపడ్డాను. 'ర్యాగింగ్' అంటూ అల్లరిమూకతో చేరి, ఆడపిల్లల బట్టలూడదీసిన నలుగురిలో వీడున్నాడని, పైగా వీడికీ, బదరీకీ స్వలింగసంపర్కం వుందనీ పేపర్లో చదివీ, టీవీలో చూసీ సిగ్గుతో చచ్చిపోయాను శ్రీరాం!

'అబ్బా... ఈ టెలిఫోన్‌కి పన్లేదు. దాని నోరు మూతపడదు. దెబ్బతిన్న కుక్క అరుపులా మొరుగుతూనే వుంటుంది.

ఆ... పార్వతి ఫోన్ తీసినట్టుంది.

ఎవరెవరో ఫోన్లు... వార్త తెలిసాక, నామీద జాలిచూపిస్తూ...! పొద్దుటే అన్నయ్య ఫోన్‌చేసి 'ఏమిటే ఇది? ఇదా నీ పెంపకం? అన్నాడు. అప్పుడే సగం చచ్చాను. లక్ష్మణ్ కూడా ఫోన్ చేసి 'నామాట విన్నావా? నాతో తీసుకెళతానంటే రానన్నావు? ఎంతపని జరిగిందో విన్నావుగా వదినా? మగదిక్కులేని సంసారంలో పిల్లలిలాగే పాడయిపోతారు' అన్నాడు. నా

## అవసరం - అనవసరం

ఒక షాపు యజమాని తన షాపు ముందు బోర్డు ఈ విధంగా వ్రాయించాడు...

"మీకవసరమైన వస్తువులన్నీ
మా దగ్గర లభిస్తాయి"

అతని పోటీదారుడైన ఎదుటి షాపు యజమాని వెంటనే తనూ ఒక బోర్డ్ తయారు చేయించాడు.

"ఏ వస్తువైనా మా దగ్గర లేదంటే...
అది మీకు అవసరం లేదనే అర్థం"

అసమర్థతని పరోక్షంగా ఎత్తిచూపుతూ. మరి... తల్లీతండ్రీ అందరూ ఉన్న కొంపల్లో కూడా ఇలా జరిగి పట్టుబడినవాళ్ల సంగతేమిటి? పిల్లలమీద ఎన్ని దుష్టశక్తులు తమ ప్రతాపాన్ని ఎన్నివిధాలుగా పనిచేయిస్తున్నాయో తెలీదా? ఈ సెక్స్ సంస్కృతి ఇతర దేశాలలో లాగా లేదా ఇంకా ఎక్కువగానే ఎంత తీవ్రంగా మనదేశంలో ప్రబలిపోయిందో వీరికి తెలీదా? విస్తరించి పోయిన విచ్చలవిడితనం, మితిమీరిన స్వేచ్ఛ పిల్లలని ఎటు తిప్పుతోందో వారికి అంతుబట్టడంలేదా?...

అదుగో! మళ్లీ ఫోను...

పాపం పార్వతి పరిగెడుతోంది ఫోన్ తియ్యడానికి...

'అమ్మగోరు ఇంట్లోలేరు...'


నేను అలా చెప్పమన్నానులే!...

ఎప్పుడొస్తారని అడిగారేమో. 'నాకు తెలవదండీ... రాగానే చెప్తాను'. ఫోను పెట్టేసింది.

అందరూ నా గురించే మాట్లాడుకుంటున్నారు. ప్రదీప్‌ని తిడుతున్నారు. ఎంత చులకనైపోయాను? ఆడవాళ్ల మూతి విరుపులూ, మగవాళ్ల గుసగుసలూ... ఉష్... భరించలేకపోతున్నాను. శ్రీరాం... శ్రీరాం... గట్టిగా అరిచాను శక్తినంతా కూడగట్టుకుని.

పార్వతి పరిగెత్తుకొచ్చింది. నాచేతిలోని సీసా చూసింది. 'ఎంతపని చేసారమ్మా...' ఏడుస్తూ ఇరుగుపొరుగులను పిలవడానికేమో బయటికి పరిగెత్తింది.

'నాకంతా తెలుస్తూనే ఉంది. అంటే నేనింకా చచ్చిపోలేదు... కొంపదీసి ఇదేదో కల్తీ పురుగులమందు కాదుకదా!... ప్రాణాలు పోక పోగా, ఆసుపత్రిపాలై, నవ్వులపాలవుతాను. భగవంతుడా! నా ప్రాణాలు తొందరగా పోని




వ్వు... జనాలకి నా మొహం చూపించలేను. పార్వతి నలుగుర్నీ పిలుచుకొచ్చేలోపే నన్ను తీసుకుపో...'

శ్రీరాం! నువ్వూ ప్రార్థించు. మన ప్రదీపొక్కడే కాదు. ఎందరో ప్రదీపులు! ఎందరెందరో పువ్వుల్లాంటి చిన్నారులు. అద్దంలాంటి జీవితాన్ని బద్దలుకొట్టి, ఈ పైశాచిక ప్రవృత్తికి దాసులై, బలైపోతున్నారు. దీనికితోడు మద్యం, మాదకద్రవ్యాలూ వీరికి అందుబాటులో ఉండి, వీళ్ల బతుకుల్ని కూల్చేస్తున్నాయి. రేపటి పౌరులయిన ఈ యువత భవితవ్యం ఎలా ఉంటుందో ఊహకందడంలేదు. పవిత్రమైన వైవాహిక బంధం, స్త్రీపురుష సంబంధం, అందులోని శృంగారం వీళ్లకి అర్థంకావడంలేదు... ఏం చెయ్యాలి శ్రీరాం...! నేనేమీ చెయ్యలేకపోతున్నాను. ఈ సమాజం మారాలన్నదే నా కోరిక. ఏదీ... నీ చెయ్యి ఒకసారిలా ఇయ్యి... నాకేమీ కనబడడంలేదు... రా...! శ్రీరాం...

ఆ... నువ్వొస్తావని తెలుసునాకు. నేనే నీ ఇష్టంకదా! పద... పోదాం... అబ్బ! శ్రీరాం! తలబద్దలైపోతోంది!

ఇంత చల్లగా వుందేమిటి? వాన పడుతోందా? మేఘాలు ఎంత బాగున్నాయో? అందుకే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారూ, ఇంకెందరో కవులూ మేఘమాలా అంటూ, సాగిపోయే నీలిమేఘమా అంటూ, నీలిమేఘాలలో... అంటూ ఎన్నో పాటలు రాసారు!

గాలి చూడు... రివ్వున ఎలా వీస్తోందో!...

నేనూ గాలిలో ఎగిరిపోతున్నానేమిటి? విమానం కాదుకదా...!

కాదు...! నేను మేఘాల్లో కూర్చున్నాను. గుంపులు... గుంపులు...

నల్లమేఘాలూ, తెల్లమేఘాలూ, రెండూ కలిసి కొంచెం నీలిరంగులో నీలిమేఘాలూ...

అద్భుతం!...

ఈ నా పయనం ఎక్కడికో?... ●